క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మద్దిరాల : మండల పరిధిలోని ముకుందాపురం విద్యుత్ సబ్ స్టేషన్ నుంచి దిర్శనపల్లి సబ్‌స్టేషన్ వరకు 33కేవీ ఇంటర్ లింకు వేసే క్రమంలో బుధవారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు 11కేవీ చిన్ననెమిల ఫీడర్‌కు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ సురేందర్ నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

అర్వపల్లి : మండల పరిధిలోని అడివెంల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు పేరెల్లి అంజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో అతడి కుటుంబానికి మంగళవారం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు బీరవోలు విక్రమ్‌రెడ్డి రూ.12వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు పిట్టల సైదులు, బోయపల్లి రవి, ఆవుల విక్రమ్, మేడబోయిన ప్రవీణ్, పీఏసీఎస్ సీఈఓ మేడబోయిన రామస్వామి, బోయపల్లి సైదులు, ఎడ్ల సైదులు, కొమ్మనబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం



అన్నదానం చేస్తున్న దాతలు

మునగాల : మండలంలోని ముకుందాపురం గ్రామపంచాయతీ శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులు, మానసిక వికలాంగులకు మంగళవారం హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన పెన్న పెద్దక్క జ్ఞాపకార్థం మేనల్లుడు వేల్పుల మోహన్‌రావు –లక్ష్మి దంపతులు అన్నదానం నిర్వహించారు. అన్నదానం చేసేందుకు ముందుకు వచ్చిన దాతలను ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ సిబ్బంది వాచేపల్లి భవ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో దున్నపోతు మృతి

చివ్వెంల : మండల పరిధిలోని రోళ్లబండం తండా గ్రామ శివారులో మంగళవారం విద్యుదాఘాతంతో దున్నపోతు మృతిచెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వట్టిఖమ్మంపహాడ్ గ్రామానికి చెందిన వీరబోయన మల్లయ్య రోళ్ల బండ తండా గ్రామ శివారులో దున్నపోతును మేపుతున్నాడు. అయితే వ్యవసాయ మోటార్ కోసం అమర్చిన విద్యుత్ వైర్ అక్కడే ఉన్న ఫెన్సింగ్‌పై పడడంతో ఫెన్సింగ్ గుండా విద్యుత్ సరఫరా అయ్యింది. ఈ క్రమంలో దున్నపోతు మేత మేస్తూ వెళ్లి ఫెన్సింగ్‌కు తగిలింది. దీంతో విద్యుదాఘాతం ఏర్పడి అక్కడికక్కడే మృతి చెందింది.

కళాకారుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

అర్వపల్లి : అర్వపల్లికి చెందిన బైండ్ల యక్షగాన కళాకారుడు కడెం భార్గవ్ ఇటీవల మృతిచెందాడు. దీంతో అతడి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందుల్లో పడింది. ఈ సందర్భంగా మంగళవారం పూలే, అంబేడ్కర్ ఆశయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఈదురు వీరపాపయ్య మాట్లాడుతూ భార్గవ్ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎంతో కాలంగా భార్గవ్ కుటుంబం యక్షగానంపై ఆధారపడి జీవిస్తుందని చెప్పారు.

లోక్‌సభ ఫలితాల్లో కాంగ్రెస్‌దే పైచేయి

- సూర్యాపేట నియోజకవర్గంలో సత్తాచాటిన కాంగ్రెస్
- నల్లగొండ ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డికి 68,256 ఓట్ల మెజార్టీ

సూర్యాపేట : లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి సూర్యాపేట నియోజకవర్గంలో భారీ మెజార్టీ సాధించారు. నియోజకవర్గంలో 68,256 ఓట్ల మెజార్టీ వచ్చింది.

అసెంబ్లీ ఎన్నికల్లో ఇలా..

2023 అసెంబ్లీ ఎన్నికల్లో సూర్యాపేట నియోజకవర్గంలో 2,06,669 ఓట్లు పోలు కాగా.. బీఆర్ఎస్ అభ్యర్థి జగదీష్‌రెడ్డికి 75,143 ఓట్లు వచ్చాయి. సమీప కాంగ్రెస్ అభ్యర్థి దామోదర్‌రెడ్డికి 70,537 ఓట్లు రాగా బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వర్ రావుకు 40,407 ఓట్లు వచ్చాయి. దీంతో 4606 ఓట్ల మెజార్టీతో జగదీష్‌రెడ్డి గెలుపొందారు.

ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో..

లోక్‌సభ ఎన్నికల్లో నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి సూర్యాపేట నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు 1,02,209 ఓట్లు, బీఆర్ఎస్‌కు 33,953 ఓట్లు, బీజేపీకి 31,397 ఓట్లు పోలయ్యాయి. 891మంది ఓటర్లు నోటాకు ఓటు వేశారు. మొత్తంగా కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గంలో 68,256 ఓట్ల మెజార్టీ పొందింది.

సత్తా చాటిన కాంగ్రెస్

సూర్యాపేట నియోజకవర్గంలో గత పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల కంటే మెరుగైన ఓట్లు సాధించి కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. నియోజకవర్గంలో 2019 పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 66,363 ఓట్లు, బీజేపీ కేవలం 6,263 ఓట్లు, సీపీఎం 3,706 ఓట్లు సాధించగా టీఆర్ఎస్ పార్టీ 77,862 ఓట్లతో మొదటి స్థానంలో నిలిచింది. ఇతరులకు 9,226 ఓట్లు వచ్చాయి. తదనంతరం 2023 డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 75,143 ఓట్లతో బీఆర్ఎస్ మొదటి స్థానం, 70,537 ఓట్లతో కాంగ్రెస్ రెండో స్థానం, 40,407 ఓట్లతో బీజేపీ మూడో స్థానంలో ఉన్నాయి. ఐదు నెలలకే రాష్ట్ర రాజకీయాల్లో మార్పుల కారణంగా పార్టీల తలరాతలు తలకిందులయ్యాయి. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 1,02,209 ఓట్లతో మొదటి స్థానం, 33,953 ఓట్లతో బీఆర్ఎస్ రెండో స్థానం, 31,397ఓట్లతో బీజేపీ మూడో స్థానంలో నిలిచాయి. అయితే కాంగ్రెస్, బీజేపీలు గతంలో కన్నా తమ ఓటు బ్యాంకును భారీగా పెంచుకొని ఈ ఎన్నికల్లో సత్తా చాటాయి.



చివ్వెంల : వట్టిఖమ్మంపహాడ్‌లో సంబురాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

ఆత్మకూరు మండలంలో కాంగ్రెస్ హవా

ఆత్మకూర్ (ఎస్) : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డికి మండల ప్రజలు పట్టం కట్టారు. మండల వ్యాప్తంగా 43,164 ఓట్లు ఉండగా 32,679 ఓట్లు పోలయ్యాయి. కాగా పోలైన ఓట్లలో కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డికి 18,391 ఓట్లు రాగా రెండవ స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల క్రిష్టారెడ్డికి 7,187 ఓట్లు పోలయ్యాయి. బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డికి 4,573 ఓట్లు రాగా మూడవ స్థానంలో ఉన్నారు.

పెన్‌పహాడ్ మండలంలో కాంగ్రెస్‌కే..

పెన్‌పహాడ్ : నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ స్థానం ఫలితాల్లో మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ భారీ ఆధిక్యతను సాధించింది. మండల వ్యాప్తంగా 26,733 మంది ఓటర్లు పోలింగ్‌లో పాల్గొన్నారు. 79.86శాతం ఓటింగ్ నమోదు కాగా, 13,348 మంది పురుషులు, 13,385 మంది స్త్రీలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి 17,010 ఓట్లు, బీఆర్ఎస్‌కు 5,312, బీజేపీకి 3,388 ఓట్లు వచ్చాయి. దీంతో పెన్‌పహాడ్ మండలంలో కాంగ్రెస్ పార్టీకి 11,698ఓట్ల మెజార్టీ వచ్చింది.

చివ్వెంల మండలంలో కాంగ్రెస్‌కే మెజార్టీ

చివ్వెంల : నల్లగొండ పార్లమెంట్ స్థానం ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. మండల వ్యాప్తంగా కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డికి 19,486 ఓట్లు రాగా, బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల క్రిష్టారెడ్డికి 6,969, బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డికి 4,461 ఓట్లు వచ్చాయి. నోటాకు 128 ఓట్లు పోలాయ్యాయి. దీంతో మండలంలో కాంగ్రెస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు.

సూర్యాపేట నియోజకవర్గంలో రౌండ్‌ల వారీగా ఓట్లు ఇలా..

రౌండ్	కాంగ్రెస్	బీఆర్ఎస్	బీజేపీ	నోటా
1.	5890	1941	1719	48
2.	5238	1500	508	53
3.	5258	1773	2219	57
4.	4478	1360	2340	40
5.	4809	1626	2304	71
6.	4869	1420	2182	65
7.	3259	883	2621	68
8.	5002	1332	2354	68
9.	5250	1617	2021	44
10.	6079	2188	1436	47
11.	5963	1653	1140	19
12.	5573	1841	1170	20
13.	6150	1708	1618	46
14.	5612	2367	1139	29
15.	5913	1927	993	40
16.	5571	2209	1674	34
17.	4694	2012	1216	51
18.	5322	1974	1039	38
19.	5845	2044	1454	37
20.	1434	578	250	16
మొత్తం	1,02,209	33,953	31,397	891

కాంగ్రెస్ వైపే తుంగతుర్తి ప్రజలు

- తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు భారీ ఆధిక్యత
- భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి 63,409 ఓట్ల మెజార్టీ

తిరుమలగిరి : భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి తుంగతుర్తి నియోజకవర్గం నుంచి భారీ ఆధిక్యం లభించింది. మంగళవారం ప్రకటించిన లోక్ సభ ఎన్నికల ఫలితాల్లో భువనగిరి పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో గమనిస్తే తుంగతుర్తి నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ 63,409 వచ్చింది. తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డికి 1,03,087 ఓట్లు రాగా, బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌కు 39,678 ఓట్లు, బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌కు 32,964ఓట్లు, నోటాకు 536 ఓట్లు వచ్చాయి.

భారీ ఆధిక్యత..

మే 13న భువనగిరి పార్లమెంటుకు జరిగిన ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గంలో 2,59,265 ఓట్లు ఉండగా 1,92,005 ఓట్లు పోలయ్యాయి. మంగళవారం ప్రకటించిన ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి 63,409 ఓట్ల మెజార్టీ వచ్చింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో 2,50,017 ఓట్లు ఉండగా 2,23,163 ఓట్లు పోలయ్యాయి. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామేల్‌కు 1,29,535 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌కు 78,441 ఓట్లు, బీజేపీ అభ్యర్థి కడెం రామచంద్రయ్యకు 4,412 ఓట్లు, నోటాకు 1,355 ఓట్లు పోలయ్యాయి. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్‌కు 51,094 ఓట్ల మెజార్టీ లభించింది. గత అసెంబ్లీ ఎన్నికల కంటే పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి లభించింది.

పెరిగిన బీజేపీ ఓట్లు..

గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గంలో బీజేపీ పార్లమెంటు అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌కు 37,964 ఓట్లు వచ్చాయి. నవంబర్ 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి కడెం రామచంద్రయ్యకు 4,412 ఓట్లు మాత్రమే వచ్చాయి. పార్లమెంటు ఎన్నికలు వచ్చే సరికి 28,552 ఓట్ల మెజార్టీ లభించింది.

రికార్డు మెజార్టీ..

గతంలో ఎన్నడూ లేని విధంగా తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ 63,409 ఓట్ల రికార్డు మెజార్టీ సాధించింది. గతంలో జరిగిన శాసన సభ ఎన్నికల్లో గాని, పార్లమెంటు ఎన్నికల్లో గాని ఆ పార్టీకి ఇంత మెజార్టీ ఎన్నడూ రాలేదు. భువనగిరి పార్లమెంటుకు పోటీ చేసిన అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిది సొంత నియోజకవర్గం కావడం విశేషం. చామల కిరణ్‌కుమార్‌రెడ్డిది శాలిగౌరారం మండలంలోని పావురాలగూడెం సొంత గ్రామం. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి భారీ మెజార్టీ రావడంతో ఆ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు.

తుంగతుర్తి నియోజకవర్గంలో రౌండ్ల వారీగా ఓట్ల వివరాలు..

రౌండ్	కాంగ్రెస్	బీఆర్ఎస్	బీజేపీ	నోటా
1	6213	1898	2243	30
2	6146	2608	2346	25
3	5397	2008	1821	33
4	5966	1725	1811	17
5	5390	1852	2021	25
6	5562	1704	2055	22
7	5833	1926	1784	28
8	5930	2551	1395	15
9	6699	2931	1437	33
10	5038	1961	1433	29
11	5383	2481	1455	33
12	5847	2342	1544	29
13	4977	1771	2177	29
14	4753	1698	2493	40
15	6073	2436	1427	34
16	5061	823	2137	31
17	5488	2749	1432	28
18	5607	2531	2562	50
19	758	349	123	05
మొత్తం	102121	38344	33696	536

ఏ ఎన్నిక వచ్చినా కాంగ్రెస్‌దే విజయం

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

తిరుమలగిరి : కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని, పంచాయతీ నుంచి పార్లమెంటు వరకు ఏ ఎన్నిక వచ్చినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే విజయం సాధిస్తారని తుంగతుర్తి శాసన సభ్యుడు మందుల సామేల్ అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తుంగతుర్తి నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి భారీ మెజార్టీ వచ్చిందని తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందన్నారు. భారీ మెజార్టీతో మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు. త్వరలో జరిగే పంచాయతీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో గెలుస్తారని అన్నారు.

ఆలయాన్ని పరిశీలించిన క్లూస్ టీమ్



ఆలయ ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న క్లూస్ టీమ్

పెన్‌పహాడ్ : పెన్‌పహాడ్ మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామ మూసీ ఒడ్డున ఉన్న గంగదేవమ్మ ఆలయంలో రెండు రోజుల క్రితం చోరీ జరిగిన విషయం విదితమే. దీంతో మంగళవారం మండల పోలీసులు, సూర్యాపేట క్లూస్ టీమ్ పోలీసులు గంగదేవమ్మ ఆలయం ప్రాంగణాన్ని పరిశీలించారు. దేవాలయంలోని హుండీని, గేట్లను, దేవాలయం చుట్టూ ఉన్న ప్రాంతాలను పరిశీలించి, ఆధారాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఐ వెంకటరత్నం, హెడ్‌కానిస్టేబుల్ యాదగిరి, సతీష్, వెంకన్న, నరేందర్, కొండా జానకిరాములు, దేవయ్య, పుల్లయ్య, వెంకటేష్, కిరణ్, దాసరి లక్ష్మయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

సాగు పనుల్లో రైతులు బిజీబిజీ



ఆత్మకూరులో దుక్కి దున్నుతున్న రైతు



చేనులోకి పెంటమట్టిని తరలిస్తున్న రైతు

ఆత్మకూర్(ఎస్) : మండల వ్యాప్తంగా వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలతో పాటు రోహిణి కార్తెలో భారీ వర్షం పడటంతో రైతులు వ్యవసాయానికి అనుకూలంగా దుక్కులను సిద్ధం చేస్తున్నారు. గత 15 రోజులుగా వాతావరణం సాగుకు అనుకూలంగా మారడంతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమవుతున్నారు. దుక్కులను సిద్ధం చేసి పత్తి విత్తనాలు పెడుతున్నారు. కొన్ని గ్రామాల్లో పెంట మట్టిని చెల్కల్లో పోస్తూ ఎరువుల భారాన్ని తగ్గించుకుంటున్నారు. గత రెండు రోజుల నుంచి మండల వ్యాప్తంగా రైతులు పత్తి విత్తనాలు, వేరుశెనగ విత్తనాలను నాటుతున్నారు.

కాంగ్రెస్ నాయకుల గెలుపు సంబురాలు



మద్దిరాలలో బాణసంచా కాలుస్తూ సంబురాలు చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు



నూతనకల్ : చిల్పకుంట్లలో బాణసంచా కాలుస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

తిరుమలగిరి : భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక తెలంగాణ చౌరస్తాలో బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, జిల్లా అధికార ప్రతినిధి సంకెపల్లి కొండల్‌రెడ్డి, ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్, మూల అశోక్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయరాములు, పీఏసీఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, జమ్మిలాల్, పేరాల వీరేష్, జితేందర్, బత్తుల శ్రీను, సోమేష్, సుధాకర్, సాయి, మోహన్, నవీన్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపును హర్షిస్తూ ఆ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణ సంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యల్కపల్లి భిక్షం, యల్కపల్లి సైదులు, గోగుల ఈదయ్య, సుధాకర్, వేములపల్లి వెంకటేశ్వర్‌రావు, షేక్ ఫకీర్ సాహెబ్, గోగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందడంతో మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణ సంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిపాటి సైదులు, సుందర్ రావు, రాములు, నర్సింహ పాల్గొన్నారు.

అర్వపల్లి : భువనగిరి ఎంపీగా చామల కిరణ్‌కుమార్‌రెడ్డి విజయం సాధించడంతో రామన్నగూడెంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి మిఠాయిలు పంచి బాణసంచాలు కాల్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, సర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, శిగ నసీర్‌గౌడ్, సతీష్‌రెడ్డి, దోరపల్లి మధు, భీముడు, లాలు, పూల్‌సింగ్, అక్కెనపల్లి నవీన్, యాకూబ్, అంజయ్య, మర్రిపల్లి సురేష్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లిలో సంబురాలు

అర్వపల్లిలో మంగళవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, మోరపాక సత్యం, వేల్పుల రమేష్, మేకల రాంబాబు, బైరబోయిన మహరాజు, అల్వాల వెంకటస్వామి, పులిచర్ల ప్రభాకర్, బింగి శ్రీకాంత్, కోటిప్రసాద్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మద్దిరాల : కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందడంతో మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణ సంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మార్త కృష్ణమూర్తి, చామకూరి శ్రీనివాస్, భూతం చలం, వల్లపు రమేష్, సుల్తాన్ నరేష్, నలమాస ఉపేందర్, కోటి, కాశయ్య, ఉమేష్, కోడి శ్రీశైలం, శ్రీధర్‌రెడ్డి, పొన్నం శ్రీను, గుండ్ల ఉపేందర్, మధు, వెంకటేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపు పట్ల బైక్ ర్యాలీ

పెన్‌పహాడ్ : నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందడంతో మంగళవారం మండల కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. కాంగ్రెస్ అభ్యర్థి దేశంలోనే భారీ మెజార్టీతో గెలుపొందడం సంతోషకరమన్నారు. అనంతరం బాణ సంచాకాల్చి సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో శెనగాని రాంబాబు, వెంకటేష్, క్రాంతి, శ్రీను, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపును పరస్కరించుకొని మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బాణసంచా కాల్చి సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, గ్రామశాఖ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తిరుమలగిరిలో సంబురాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



తుంగతుర్తిలో..




పెన్‌పహాడ్‌లో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు



అర్వపల్లి : రామన్నగూడెంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

సర్కారు బడి.. సమకూరని వసతులు

- అర్వపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో శంకుస్థాపనకే పరిమితమైన అదనపు గదుల నిర్మాణం
- పనులు పూర్తయినా వినియోగంలోకి రాని మధ్యాహ్న భోజన డైనింగ్ హాల్
- దుమ్ము పడుతున్న స్టీల్ టేబుళ్లు



అర్వపల్లిలోని జెడ్పీహెచ్ఎస్‌లో అదనపు గదుల నిర్మాణం కోసం వేసిన శిలాఫలకం



వినియోగంలోకి రాని డైనింగ్‌హాల్



దుమ్ము పట్టి పాడవుతున్న టేబుళ్లు

అర్వపల్లి : నియోజకవర్గంలోనే అర్వపల్లిలోని జెడ్పీహెచ్ఎస్‌లో అత్యధిక మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. దీంతో కేంద్ర ప్రభుత్వం పీఎంశ్రీ(ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) పథకానికి ఏడాది కిందట ఆ పాఠశాలను ఎంపిక చేసింది. ఈ పథకం ద్వారా గత మార్చిలో రూ. 27లక్షలతో అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన కూడా జరిగింది. కానీ నిధులు విడుదల కాకపోవడంతో పనుల ప్రారంభంలో ఆలస్యమవుతోంది.

వినియోగంలోకి రాని డైనింగ్‌హాల్..

అర్వపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో అత్యధిక మంది విద్యార్థులు ఉండటంతో మన ఊరు–మన బడి కార్యక్రమం కింద గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రూ.59.47లక్షలు మంజూరు చేశారు. ఈ నిధులతో పాఠశాల ఆవరణలో బాలురు, బాలికలకు వేర్వేరుగా మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టారు. అలాగే పిల్లలు భోజనం చేయడం కోసం డైనింగ్ హాల్‌ను నిర్మించారు. పిల్లలు కూర్చొని భోజనం చేయడం కోసం స్టీల్ టేబుళ్లు ఏర్పాటు చేశారు. ఈ సామగ్రి వచ్చి ఏడాది దాటింది. అయితే ఇంత వరకు డైనింగ్‌హాల్ వినియోగంలోకి రాక సామగ్రి దుమ్ముపట్టి పాడవుతోంది. విద్యార్థులు అంతా చెట్లకిందనే మధ్యాహ్న భోజనం తింటున్నారు. పాఠశాలల పునః ప్రారంభం లోపే అదనపు గదుల పనులు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసి డైనింగ్‌హాల్‌ను వినియోగంలోకి తేవాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

డైనింగ్‌హాల్‌ను వినియోగంలోకి తేవాలి



“ పాఠశాలలో ఏడాది కిందట నిర్మించిన డైనింగ్‌హాల్‌ను ఈ విద్యాసంవత్సరం నుంచైనా వినియోగంలోకి తేవాలి. హాల్‌ను నిర్మించినా వినియోగంలోకి తేకపోవడంతో చెట్లకిందనే కూర్చొని భోజనాలు చేస్తున్నాం.

– నెహ్రూ, విద్యార్థి, అర్వపల్లి

పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలి



“ మా పాఠశాలలో నెలకొన్న సమస్యలను పాఠశాలలు పునఃప్రారంభం కాకముందే పరిష్కరించాలి. మా పాఠశాలలో అత్యధిక మంది విద్యార్థులు ఉన్నారు. మాకు సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నాం.

– పార్థచారి, విద్యార్థి, అర్వపల్లి

ఆర్ఎంపీ, పీఎంపీలపై దాడులు అరికట్టాలి

మునగాల : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడికల్ కౌన్సిల్‌ల ఆధ్వర్యంలో ఆర్ఎంపీ, పీఎంపీలపై నిర్వహిస్తున్న దాడులను అరికట్టాలని ఆర్ఎంపీ, పీఎంపీ మండల శాఖ అధ్యక్షుడు ఎరులక శ్రీశైలంగౌడ్ కోరారు. మంగళవారం మునగాలలో నిర్వహించిన ఆర్ఎంపీ, పీఎంపీల మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్ఎంపీ, పీఎంపీలకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు జారీ చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా దాడులు నిలిపివేయాలని, లేనియెడల తాము రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు దొంతగాని రాంబాబు, మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఉపేంద్రాచారి, ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ ఖాదర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మండవ శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి సాయి, గౌవర అధ్యక్షుడు రహీం, నాయకులు చెరుకు బాబు, ఆదినారాయణ, అనిల్‌కుమార్, రజనీకాంత్, కనకాచారి, పాషా, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ఆర్ఎంపీ, పీఎంపీలు

బూరుగడ్డ ఆలయంలో క్షేత్రపాలకుడికి ఆకుపూజ

హుజూర్‌నగర్‌రూరల్ : హుజూర్‌నగర్ మండల పరిధిలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి ఆలయంలో ఆంజనేయస్వామికి మంగళవారం ఆకుపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, మంగళశాసనం, ఆంజనేయస్వామికి పంచామృతాలు, 108 తమలపాకులతో అభిషేకం నిర్వహించారు. అనంతరం ఆకుపూజ, గంధ సింధూరం, మన్యసూక్త పారాయణం, శ్రీరామ, ఆంజనేయ అష్టోత్తర శతనామావళి, అలంకరణ, తీర్థప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేడుకల్లో భక్తులు పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ముడుంబై మనోహరాచార్యులు, హరీష్‌కుమార్‌చార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.